గోపీనాథపట్నంలో వైఎస్ఆర్ జలకళ బోరు

ప్రజాశక్తి - ఉంగుటూరు

గోపీనాథపట్నంలో చేబ్రోలు గ్రామానికి చెందిన గుడ్ల శ్రీను పొలంలో వైఎస్ఆర్ జలకళలో భాగంగా నూతన బోరు పనులకు గ్రామ సర్పంచి పుచ్చకాయల విష్ణుమూర్తి ఆదివారం శంకుస్థాపన చేశారు. పేద రైతుల భూముల్లో ఉచితంగా బోర్లు వేసేందుకు వైఎస్ఆర్ జలకళ పథకం ఎంతో మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచి కర్ణం బుజ్జి, వైసిపి మండల యూత్ అధ్యక్షులు ఆకుల రాజా పాల్గొన్నారు.

బోరు పనులను ప్రారంభించిన సర్పంచి

బడికి వేళాయె..!

- నేడు పాఠశాలలు పున:ప్రారంభం
- వేసవి తీవ్రతతో వారం రోజుల వరకూ ఒంటి పూట బడులు
- విద్యాకానుక కిట్లు పూర్తిస్థాయిలో అందించేనా
- గతేడాది నాణ్యతలేని వస్తువులతో విద్యార్థుల అవస్థలు
- అరకొరగానే నాడు-నేడు పనులు
- ప్రయివేటు ఫీజుల దోపిడీని అడ్డుకునే వారే కరువు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పాఠశాలలకు వేసవి సెలవులు ఆదివారంతో ముగిశాయి. సెలవుల అనంతరం సోమవారం స్కూళ్లు మళ్లీ తెరుచుకోనున్నాయి. బడిగంటలు మోగనుండటంతో విద్యార్థులంతా ఇక బడిబాట పట్టనున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు మొత్తం 4,278 వరకూ ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 3.39 లక్షల మంది విద్యార్థులుండగా, ఎయిడెడ్‌లో దాదాపు 14 వేల మంది, ప్రయివేటు స్కూళ్లలో రెండు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవే విద్యార్థులకు ప్రభుత్వం విద్యాకానుక కింద కిట్లు అందిస్తోంది. విద్యాకానుక కిట్‌లో మూడు జతల యూనిఫారం, బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, బ్యాగ్ పెట్టి విద్యార్థులకు అందించాల్సి ఉంది. స్కూళ్లు తెరిచిన రోజునే విద్యాకానుక కిట్లు విద్యార్థులందరికీ అందించనున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అటువంటి పరిస్థితి ఉండటం లేదు. గతేడాది విద్యాసంవత్సరం ప్రారంభమైన కొన్ని నెలల వరకూ విద్యాకానుకకు సంబంధించిన వస్తువులు ఇస్తూనే ఉన్నారు. అంతేకాకుండా విద్యాకానుక కింద విద్యార్థులకు ఇస్తున్న వస్తువులు నాణ్యత లేకపోవడంపై గతేడాది తల్లిదండ్రుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. నాసిరకమైన బ్యాగు, బూట్లు విద్యార్థులకు సంబంధంలేని కొలతలతో ఇవ్వడం వంటి ఘటనలు నెలకొన్నాయి. దీంతో విద్యార్థులు ప్రభుత్వం అందించిన బూట్లు, బ్యాగులు, బెల్టు వంటివి లేకుండానే స్కూళ్లకు హాజరైన పరిస్థితి ఉంది. ఈ ఏడాది అటువంటి పొరపాటు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నప్పటికీ విద్యాకానుక అందిన తర్వాతే నాణ్యతపై స్పష్టత రానుంది. సోమవారం స్కూళ్లు తెరుచుకుంటున్నప్పటికీ విద్యాకానుక కిట్లు ఇప్పటికీ పూర్తిస్థాయిలో స్కూళ్లకు చేరలేదని తెలుస్తోంది. యూనిఫారం ఇప్పుడిప్పుడే మండల కేంద్రాలకు చేరుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఏడాదైనా విద్యాకానుక కిట్లు సకాలంలో అందిస్తారో.. లేదో చూడాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన రెండోవిడత నాడు-నేడు పనులు సైతం అరకొరగానే పూర్తయిన పరిస్థితి ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 475 స్కూళ్లలో నాడు-నేడు పనులకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఇప్పటి వరకూ సగం స్కూళ్లలో కూడా పనులు పూర్తి కాలేదని తెలుస్తోంది. ఇసుక వంటి మెటీరియల్ కొరత కారణంగా పనులు ముందుకు సాగలేదని సమాచారం. దీంతో చాలా స్కూళ్లలో విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడనుంది. ఉపాధ్యాయుల బదిలీలు పూర్తయినప్పటికీ చాలా స్కూళ్లలో భాషా పండితులు, వ్యాయామోపాధ్యాయుల కొరత వేధిస్తున్నట్లు చెబుతున్నారు. వెంటనే ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తే తప్ప విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉండదని చెప్పొచ్చు.

17 వరకూ ఒంటిపూట బడులే

వేసవి ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గకపోవడంతో స్కూళ్ల పున:ప్రారంభాన్ని వాయిదా వేయాలని బాలల సంరక్షణ హక్కుల కమిషన్ విద్యాశాఖ మంత్రికి ఈ నెల తొమ్మిదో తేదీన లేఖ రాసింది. ప్రభుత్వం మాత్రం స్కూళ్ల పున: ప్రారంభం యథావిధిగా కొనసాగిస్తూ ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఒంటి పూట బడులు నిర్వహించే విధంగా ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 7.30 గంటలకు స్కూల్ ప్రారంభించి 11.30 గంటల వరకూ నిర్వహించాలని, అనంతర మధ్యాహ్నం భోజనం పెట్టి 12 గంటలకు విద్యార్థులను పంపించాలని ఉత్తర్వుల్లో తెలిపింది. దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులు ఇంటికి తిరిగెళ్లేటప్పుడు ఎండదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రయివేటు ఫీజుల దోపిడీని అడ్డుకునే వారే కరువు

జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం వెయ్యికిపైగా ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లు నడుస్తున్నాయి. దీనిలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థుల వరకూ చదువుతున్నారు. సాధారణ స్కూళ్లలో కూడా ఎల్‌కెజికీ రూ.20 వేలు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. పుస్తకాలు, యూనిఫారం తమ స్కూల్‌లోనే కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు కొల్లగొడుతున్న పరిస్థితి ఉంది. ఫీజులకు సంబంధించిన వివరాలను స్కూళ్లలో డిస్‌ప్లే చేయాలని నిబంధన ఉన్నప్పటికీ 90 శాతానిపైగా స్కూళ్లలో ఇది అమలుకాని పరిస్థితి ఉంది. అర్హులైన ఉపాధ్యాయులను నియమించకుండా ప్రయివేటు స్కూళ్లు నడిపిస్తున్న వారిపైనా చర్యలు లేకుండాపోయాయి. ప్రభుత్వ స్కూళ్ల విలీనం, ఉపాధ్యాయుల కొరత వంటి కారణంగా తల్లిదండ్రులు ప్రయివేటు స్కూళ్ల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇదే అదునుగా ప్రయివేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా దోచేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాదైనా ప్రయివేటు స్కూళ్లలో తనిఖీలు నిర్వహించి ప్రయివేటు దోపిడీకి అడ్డుకట్ట వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అమిత్‌షా గోబ్యాక్

వామపక్షాల ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - ఏలూరు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్‌షా విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యాన స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఆదివారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బద్ద వెంకట్రావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు అమలు చేయకుండా ద్రోహం చేసిందని విమర్శించారు. 'ఆంధ్రుల హక్కు.. విశాఖ ఉక్కు' నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అదానీ కంపెనీలకు అమ్మేయడానికి చూస్తున్నారని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తాం అని పదే పదే చెబుతున్న బిజెపి కేంద్ర మంత్రులకు ఆంధ్ర రాష్ట్రంలో అడుగుపెట్టే నైతిక అర్హత లేదని విమర్శించారు. మతోన్మాద, కార్పొరేట్ సంస్థల అనుకూల బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ బిజెపిని నిలదీసి ఆంధ్రప్రదేశ్‌కు తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వరస్వామి సాక్షిగా హామీ ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలు కోసం పోరాడాలని సూచించారు. ధర్నాకు సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, సిపిఐ నగర కార్యదర్శి యు.హేమశంకర్ అధ్యక్షత వహించగా సిపిఎం నాయకులు కె.శ్రీనివాస్, పివి.రామకృష్ణ, వి.సాయిబాబు, వివిఎన్.ప్రసాద్, జె.గోపీ, కోటేశ్వరరావు, ఎస్.సత్యనారాయణ, నరసింహమూర్తి, సిపిఐ నాయకులు కె.కృష్ణమాచార్యులు, వరప్రసాద్, కె.బేబీ, హకీం, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.అప్పారావు, జి.నాగేశ్వరరావు, ఈశ్వరరావు, సత్యనారాయణ, తిరుపతిరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నినదిస్తున్న వామపక్షాల నేతలు, కార్యకర్తలు

సన్‌డే

తగ్గని ఎండ మంట

రుతుపవనాల రాక కబురుతో వర్షాల కోసం జనం ఎదురుచూపు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఎండలు ఇంకా దంచి కొడుతున్నాయి. భగభగ మండే ఎండలతో ప్రజలు అల్లాడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ వేసవిలో రికార్డుస్థాయిలో ఎండలు ప్రజలను ఠారెత్తిస్తున్నాయి. ఆదివారం ముదినేపల్లిలో 43 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ప్రజలు అల్లాడిపోయారు. మండలంలోని ప్రధాన రహదారులన్నీ జన సంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. జూన్ రెండో వారం వచ్చినా ఎండలు మాత్రం తగ్గడం లేదు. రోహిణి కార్తె ముగిసి మృగశిర నడుస్తున్నా వరుణుడు కానరావడం లేదు. దీంతో వేసవి తాపంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అంతేకాక వేసవి మధ్యలో కురిసిన అకాల వర్షాలు కొంత ఉపశమనం కల్గించినా వెనువెంటనే ఎండ మంట పెరగడంతో జనం విలవిల్లాడారు. రుతుపవనాలు మన రాష్ట్రంలోకి ప్రవేశించాయని ఆదివారం వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రజలు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. మండే ఎండలు, వడగాల్పులు, ఉక్కపోతలు, అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండలతో వృద్ధులు, పిల్లలు, షుగర్, బిపి వ్యాధిగ్రస్తులు, బాలింతలు, గర్భిణులు వివిధ రకాల వ్యాధులతో దీర్ఘకాలంగా బాధపడే రోగులు మండే తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరి వర్షాలు ఎప్పుడు ప్రారంభమవుతాయో వేచిచూడాలి.

నిర్మానుష్యంగా ముదినేపల్లి సెంటర్

ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణం సురక్షితం

జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌విఆర్.వరప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రజలు ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరి ఆర్‌టిసి అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌విఆర్.వరప్రసాద్ కోరారు. జిల్లాలో ఎన్ని డిపోల పరిధిలో ఎన్ని బస్సులు ఉన్నాయి, ఎన్ని రూట్లలో ప్రజలకు సేవలందిస్తున్నాయి, విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం ఎప్పటి నుంచి కల్పిస్తారు తదితర ప్రశ్నలకు ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన సమాధానాలిచ్చారు.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని ఆర్‌టిసి డిపోలున్నాయి? ఎన్ని బస్సులు ఉన్నాయి? ఎన్ని రూట్లలో ప్రజలకు సేవలందిస్తున్నారు?

జిల్లాలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల్లో 300 బస్సులు ఉన్నాయి. అందులో 213 ఆర్‌టిసి బస్సులు, 87 అద్దె బస్సులు ఉన్నాయి. మొత్తం 98 రూట్లలో ప్రజలకు సేవలందిస్తున్నాయి.

ప్రశ్న: జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రంలోని ఏఏ ప్రాంతాలకు ఎన్ని బస్సులు ఉన్నాయి?

జిల్లాలో హైదరాబాద్‌కు ఏలూరు డిపో నుంచి 9 బస్సులు, నూజివీడు డిపో నుంచి 9 బస్సులు, జంగారెడ్డిగూడెం డిపో నుంచి ఏడు బస్సులు ఉన్నాయి. అంతేగాక జంగారెడ్డిగూడెం నుంచి భద్రాచలంకు రెండు బస్సులు, ఏలూరు నుంచి సత్తుపల్లికి ఐదు బస్సులు ఉన్నాయి.

ప్రశ్న: వేసవి సెలవుల ముగింపు సందర్భంగా ప్రత్యేక సర్వీసులు ఏమైనా ఏర్పాటు చేశారా?

వేసవి సెలవుల ముగింపు సందర్భంగా ప్రతిరోజూ హైదరాబాద్‌కు నాలుగు బస్సులు అదనంగా ఏర్పాటు చేస్తున్నాం. ఆదివారం ఎనిమిది బస్సులు అదనంగా పంపిస్తున్నాము. అంతేకాక వేసవి సందర్భంగా విజయవాడ నాన్‌స్టాప్ బస్సులకు డిమాండ్ పెరిగింది. ప్రతిరోజూ మూడు బస్సులు అదనంగా పంపిస్తున్నాం.

ప్రశ్న, జిల్లా నుంచి ప్రసిద్ధక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు ఏమైనా ఉన్నాయా?

ప్రతి శనివారం తూర్పుగోదావరి జిల్లాలోని వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ఏలూరు, జంగారెడ్డిగూడెం డిపోల నుంచి ఐదు బస్సులు తిరుగుతున్నాయి. ప్రతి శనివారం ఏలూరు డిపో నుంచి ద్వారకాతిరుమలకు అదనంగా నాలుగు బస్సులు ఏర్పాటు చేశాం. ప్రతినెలా పౌర్ణమి రోజు తమిళనాడులోని అరుణాచలంకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నాం. ఈ బస్సు వెళ్లేటప్పుడు నేరుగా అరుణాచలం వెళ్లి వచ్చేటప్పుడు తిరుపతి సందర్శించి వస్తుంది. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. వచ్చేనెల గురుపూర్ణిమ సందర్భంగా మూడు బస్సులు అరుణాచలం పంపాలని ప్లాన్ చేస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలో అదనంగా కొత్త రూట్‌లకు బస్సులు కావాలని ప్రజల నుంచి వినతులు ఏమైనా వచ్చాయా?

అలాంటిదేమీ లేదు. అయితే హైదరాబాద్, భద్రాచలం, విజయవాడ నాన్‌స్టాప్ కోసం అదనంగా బస్సులు కావాలని ప్రభుత్వాన్ని అడిగాం. త్వరలోనే మంజూరయ్యే అవకాశం ఉంది.

ప్రశ్న: ఈ నెల 12 నుంచి పాఠశాలలు తెరుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు బస్సు పాసులు ఎప్పటి నుంచి ఇస్తారు? జిల్లాలో ఎన్ని పాసులు ఇస్తున్నారు? ఎలాంటి రాయితీ ఉంటుంది?

ఈ నెల 12వ తేదీ నుంచి మూడు డిపోల్లో విద్యార్థులకు బస్సు పాసులు ఇవ్వటానికి సర్వం సిద్ధం చేశాం. మొత్తం జిల్లాలో పది వేల పాసులు మంజూరు చేయడం జరుగుతుంది. పదో తరగతిలోపు ఆడపిల్లలకు పూర్తి ఉచితంగాను, 12 సంవత్సరాల్లోపు మగ పిల్లలకు పూర్తి ఉచితంగాను, మిగిలిన వారికి 1/3 వంతు ఛార్జీతో పాసులు ఇవ్వడం జరుగుతుంది. అలాగే వికలాంగులకు కూడా కొన్ని ఉచిత, కొన్ని రాయితీతో కూడిన పాసులు ఉంటాయి. అంధులకు పూర్తి ఉచిత పాస్‌తో పాటు వారి సహాయకులకు రాయితీతో కూడిన పాస్ ఉంటుంది.

ప్రశ్న: జిల్లాలో కార్గో సర్వీస్ ఎలా ఉంది? డోర్ డెలివరీ కొనసాగిస్తున్నారా?

జిల్లాలో కార్గో సర్వీస్ బాగా నడుస్తోంది. దీని ద్వారా రోజుకు లక్షా 50 వేల రూపాయలు ఆదాయం వస్తుంది. ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోలతోపాటు ఏలూరు పాత బస్టాండ్, కొయ్యలగూడెం, కామవరపుకోట, చింతలపూడి, కైకలూరు, ముదినేపల్లి ప్రాంతాల నుంచి కార్గో సర్వీసులు బుక్ చేస్తున్నాం. 10 కిలోమీటర్లలోపు ఉన్నవారికి డోర్ డెలివరీ చేస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలోని అన్ని డిపోల పరిధిలో డ్రైవర్లు, కండక్టర్ల కొరత ఏమైనా ఉందా?

ప్రస్తుతానికి జిల్లాలో కండక్టర్ల కొరత లేదు. డ్రైవర్లను అవసరమైనప్పుడు బయట నుంచి తీసుకునే అవకాశం ఉండటం వల్ల డ్రైవర్ల కొరత కూడా లేదు.

ప్రశ్న: ప్రస్తుతం ఆర్‌టిసి ఆదాయం ఎలా ఉంది? లాభాల్లో నడుస్తుందా?

ప్రస్తుతం లాభాలు రాకపోయినా నష్టాలైతే లేవు. కరోనా సమయంలో విపరీతమైన నష్టాలు చూసిన ఆర్‌టిసి ఇప్పుడు కోలుకుంది. ప్రయాణికుల సంఖ్య బాగా పెరగడంతో నష్టాలు రావడం లేదు.

ప్రశ్న: ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్‌టిసి ఎలాంటి చర్యలు చేపట్టింది?

ఆర్‌టిసి ప్రయాణికుల సౌకర్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అన్ని బస్టాండ్లలో ప్రయాణికుల కోసం కుర్చీలు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశాం. అంతేకాక ప్రయాణికులు బస్సుల వివరాలు తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు అనౌన్స్‌మెంట్ చేయడం జరుగుతుంది.

ప్రశ్న: చివరగా ప్రజలకు మీరిచ్చే సలహా?

ఆర్‌టిసిని ఆదరించి బస్సుల్లో ప్రయాణం చేయడం వల్ల ఆటోలు, కార్లతో పోలిస్తే ప్రజలకు తక్కువ ఛార్జీతో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం కలుగుతుంది. ఆర్‌టిసి ప్రయాణం సురక్షితం కూడా. కాబట్టి ప్రజలు ఆర్‌టిసి బస్సుల్లో పయాణించి సురక్షితమైన ప్రయాణ అనుభవం పొందటమే కాక ఆర్‌టిసి అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వేసవి విజ్ఞాన శిబిరాల నిర్వహణ అభినందనీయం

ప్రజాశక్తి - భీమడోలు

వేసవి సెలవులను విద్యా ర్థులు, చిన్నారులు సద్వినియోగపర్చుకునేందుకు గ్రంథాలయ సంస్థ వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం అభినంద నీయమని పలువురు వక్తలు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గత 41 రోజులుగా గ్రంథపాలకులు కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా విచ్చేసిన భీమడోలు జెడ్‌పిటిసి తుమ్మగుంట భవానిరంగా, భీమడోలు సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పి.సునీతమాన్‌సింగ్‌తోపాటు ఇతర ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు, చిన్నారులు తమ విద్యాభివృద్ధితోపాటు వివిధ అంశాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు ఈ శిబిరాలు దోహదపడతాయన్నారు. ఆరోగ్య పరిరక్షణకు యోగాతోపాటు మేధాశక్తిని పెంచేందుకు చెస్‌ను నేర్పారన్నారు. ఇదే క్రమంలో పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేసే క్రమంలో స్పోకెన్ ఇంగ్లీష్ బోధించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థిని సుదీక్షణాంజలి (గోల్డి) ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో వివిధ అంశాల బోధనకు రిసోర్స్‌పర్సన్లుగా వ్యవహరించిన భావనారుషి, కిరణ్, సత్యేంద్ర మాస్టారు, సామాజిక కార్యకర్త మండే సుధాకర్‌ను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. వేసవి విజ్ఞాన శిబిరం పురస్కరించుకుని గ్రంథాలయానికి రూ.ఐదు వేలు విలువైన ఆట సామగ్రి అందజేసిన విశ్రాంత ఉపాధ్యాయులు గుళ్ల నూకరాజు, వివేకానందుని బోధనలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసిన వివేకానంద యువజన సంఘం ప్రతినిధులను నిర్వాహకులు అభినందించారు. తాగునీరు, మజ్జిగ అందజేసిన పిల్లి మణికంఠ, వర్ధినీడి సత్యసాయిలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో మాన్‌సింగ్‌తోపాటు శాఖా గ్రంథాలయ గౌరవాధ్యక్షులు రామకుర్తి నాగేశ్వరరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ టివి.ఉమామహేశ్వరరావు, మద్దాల అప్పారావు మాట్లాడగా పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

గోల్డీ నృత్య ప్రదర్శన

ద్వారకాతిరుమల దేవస్థాన ఇఒగా విజయరాజు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల దేవస్థానం ఇఒ వేంద్ర త్రినాథరావు ఈ నెల 25వ తేదీ వరకూ సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో కాకినాడ డిప్యూటీ కమిషనర్ విజయరాజును పూర్తి అదనపు బాధ్యతలతో ఛార్జి తీసుకోవాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఆయన విధుల్లో చేరారు. ఈ నెల 25వ తేదీ వరకూ విజయరాజు ఇఒగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అనంతరం ఆయన తాడేపల్లిగూడెం వెళ్లి రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్‌బికెల్లో సబ్సిడీ వరి విత్తనాలు సిద్ధం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని రైతుభరోసా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి నారుమడులు పోసుకునేందుకు వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సాగుకు అనుమతించిన పలు రకాల వరి విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందిస్తామని పేర్కొన్నారు. వీటిలో బిపిటి-5204 రకం 25 కేజీల బస్తా అసలు ధర రూ.947.50 ఉండగా రూ.125 సబ్సిడీ పోనూ రూ.822.50 ధర చెల్లించాలని తెలిపారు. ఎంటియు 1061 రకం 30 కేజీల బస్తా అసలు ధర రూ.1143 ఉండగా సబ్సిడీ రూ.150 పోనూ రూ.993, ఎంటియు 1064 రకం 30 కేజీల బస్తా అసలు ధర రూ.1143 ఉండగా రూ.150 సబ్సిడీ పోనూ రూ.993, ఎంటియు 1121 రకం 30 కేజీల బస్తా అసలు ధర రూ.1134 ఉండగా సబ్సిడీ రూ.150 పోనూ రూ.984, ఎంటియు 7029 రకం 30 కేజీల బస్తా అసలు ధర రూ.1143 ఉండగా రూ.150 సబ్సిడీ పోనూ రూ.993, ఎంటియు 1224 రకం 30 కేజీల బస్తా అసలు ధర రూ.1119 ఉండగా రూ.150 సబ్సిడీ పోనూ రూ.969కు అందజేస్తారని పేర్కొన్నారు. వరి విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.

తిరుమలాపురంలో హీరో సుమన్‌కు సత్కారం



సుమన్‌ను సత్కరిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

సినీ హీరో సుమన్‌ను తిరుమలాపురంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. మండలంలోని తిరుమలాపురం గ్రామానికి అనన్య చిత్రం షూటింగ్ నిమిత్తం సుమన్ వచ్చారు. కీర్తిశేషులు కనుపర్తి లక్ష్మీ వీర్రాజు ఇంటి వద్ద షూటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి కనుపర్తి వేణుమాధవ్ పద్మజ, కనుపర్తి శ్రీనివాస్ కనకదుర్గ దంపతులు హీరో సుమన్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ మాట్లడుతూ కళలను పోషించి, ఆదరించి కళాకారులను ప్రోత్సహించడంలో గ్రామీణులు ముందుంటారన్నారు.కళాసేవ చేసిన కనుపర్తి లక్ష్మీ వీర్రాజు కృషిని కొనియాడారు. కార్యక్రమంలో వీర్రాజు సతీమణి రంగనాయకమ్మ, కనుపర్తి సందీప్, కనుపర్తి శ్రీకాంత్, శృతి చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

పాతూరి శివన్నారాయణ ట్రస్ట్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఉంగుటూరు

పాతూరి శివన్నారాయణ ట్రస్ట్ ఆసుపత్రిలో ఆదివారం ఉచిత ఇన్సులిన్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో 18 సంవత్సరాల వయస్సులోపు రిజిస్టర్ అయిన పిల్లలు 80 మందికి, పెద్దవారు 25 మందికి డాక్టర్ పాతూరి విష్ణు ప్రియరావు వైద్య పరీక్షలు నిర్వహించారు. అందరికీ కంటి పరీక్షలు, అమెరికా నుండి ప్రత్యేకంగా తెప్పించిన యంత్రం ద్వారా వినికిడి పరీక్షలు నిర్వహించారు. షుగర్ ఉన్న వారికి మూడు నెలలకు సరిపడా ఇన్సులిన్ మందు ప్రొటీన్ ఎక్స్ ప్యాకెట్లు అందజేశారు. హెచ్-1బి సి యావరేజ్ పరీక్షకు బ్లడ్ శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపించారు. వచ్చినవారికి భోజన సదుపాయం కల్పించారు. పాతూరి శివన్నారాయణ ఉచిత కంటి వైద్యశాల టెక్నీషియన్ సింధు, మోహిని, ట్రస్ట్ ఉచిత వైద్యశాల టెక్నీషియన్ బండారు మౌనిక ప్రసన్న, హైదరాబాదు నుంచి వచ్చిన పదిమంది వైద్య నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మందులు అందిస్తున్న వైద్యులు

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

విద్యార్థులందరూ గ్రంథాలయాలను వినియో గించుకోవాలని అరసం రాష్ట్ర కార్యదర్శి బిఎన్.సాగర్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి సాగర్ మాట్లాడుతూ వేసవిలో విజ్ఞాన శిబిరాలు ప్రయోజనకరమన్నారు. గత 35 రోజులుగా గ్రంథాలయంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన, వైకుంఠపాళి, చదరంగం, కేరమ్స్, దేశభక్తి గీతాలాపన, నీతి పద్యాల పోటీలు నిర్వహించామని తెలిపారు. అనంతరం ఎస్ఐ కె.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు, పలు ఆరోగ్య సూచనలు, నీతి కథలు, సాహిత్యం తదితర పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మోదుగు సునంద, గ్రంథపాలకులు ఆర్.కిషోర్, విజన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ పురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాగర్

డాక్టర్ ఎంఆర్.అప్పారావు విగ్రహానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు పట్టణంలోని శ్రీ ధర్మ అప్పారావు కళాశాల ఆవరణలో 1995-98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు, ప్రముఖ విద్యా ప్రదాత డాక్టర్ ఎంఆర్.అప్పారావు కాంస్య విగ్రహానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మాజీ వైస్ ఛాన్సలర్‌గా, రాష్ట్ర మంత్రిగా, విద్యాదాతగా ఖ్యాతి గడించారని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో కొనసాగిన డిఎఆర్ కళాశాలలో చదువుకోవటం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే జీపు జాతా వాల్‌పోస్టర్‌ను స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ జీపు జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏరియా కార్యవర్గ సభ్యులు తెర్లాపు శ్రీను, శాయన బాలు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

సిఎం జగన్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు సిఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని నూజివీడు ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని గుడిపాడు గ్రామంలోని వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావులకు చెందిన రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఆ మంటల్లో చిక్కుకున్న తమ తండ్రి అప్పారావు మృతి చెందాడు. ఈ క్రమంలో మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కును గుడిపాడు గ్రామ సర్పంచి రాజుబోయిన శ్రీదేవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కోటడిరి రాజానాయన, వైసిపి మండల అధ్యక్షులు మూల్పూరి నాగమల్లేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

'నరేంద్రపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి - ఏలూరు

ఆసుపత్రిలో ఉద్యోగాలు వేయిస్తానని డబ్బులు వసూలు చేసి మహిళతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న మీడియా ప్రతినిధి నరేంద్రపై చర్యలు తీసుకోవాలని ఎపి మెడికల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. యూనియన్ ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు కృష్ణమాచార్యులు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలు వేయిస్తానని డబ్బులు వసూలు చేయడమే కాకుండా మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నరేష్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న తుంగల గంగాభవాని పని సక్రమంగా చేయడంలేదని ఆమెను ఆపారు. దీంతో ఆమె బావ సెక్యూరిటీ పిఆర్‌ఒను తిట్టగా మనస్తాపానికి గురైన పిఆర్‌ఒ ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఆ కేసు నమోదైన దృష్ట్యా నరేంద్ర ఆమెతో సూపర్‌వైజర్లపై తప్పుడు కేసులు పెట్టించాడన్నారు. ఆమె సెక్యూరిటీ విభాగంలో చేరి ఏడు నెలలు అయితే సంవత్సరం నుంచి వేధిస్తున్నారని కేసులు పెట్టించారన్నారు. దీంతో అవి తప్పుడు కేసులు అని అర్థమవుతున్నాయన్నారు. నరేంద్రపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

'పోలవరానికి మళ్లీ బాలరాజే ఎంఎల్ఎ'

ప్రజాశక్తి - టి.నరసాపురం

పోలవరం నియోజకవర్గానికి వైసిపి తరపున మళ్లీ ఎంఎల్ఎగా తెల్లం బాలరాజే గెలుస్తారని వైసిపి ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకులు కురసం నిరీక్షణరావు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఎల్ఎ బాలరాజుపై తప్పుడు వార్తలు రావడం తగదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులు తెల్లం బాలరాజుకు ఎప్పుడూ ఉంటాయన్నారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎంఎల్ఎ బాలరాజు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.

ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని దేవరగుంట అడ్డరోడ్డు వద్ద హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నవారికి నూజివీడు రూరల్ ఎస్ఐ రామకృష్ణ జరిమానాలు విధించడంతో పాటు కౌన్సెలింగ్ నిర్వహించారు. అలాగే ద్విచక్రవాహనాలు నడిపిన మైనర్ల వద్ద నుంచి వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం చలానా విధించి వాహన చోదకులను పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి - ముదినేపల్లి

పేకాడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ షణ్ముఖసాయి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దాకరం గ్రామంలో పేకాడుతున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో ఆదివారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2,300 నగదును స్వాధీనం చేసుకున్నారు.

కలుపుమందు తాగి యువకుడు మృతి

ప్రజాశక్తి - టి.నరసాపురం

తండ్రి ద్విచక్రవాహనం కొనలేదని మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని వెంకటాపురంలో ఆదివారం వెలుగు చూసింది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వెంకటాపురానికి చెందిన దోమతోటి శ్రీను కుమారుడు రాహుల్ టి.నరసాపురంలో మోటార్ సైకిల్ మెకానిక్ పని నేర్చుకుంటున్నాడు. ఈ క్రమంలో తండ్రిని కొత్త ద్విచక్ర వాహనం కొనమనడంతో ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాలేదని తరువాత కొంటానని తండ్రి చెప్పాడు. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఈ నెల ఏడో తేదీన కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన తండ్రి శ్రీను రాహుల్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

ఏలూరు బాలల గ్రంథాలయంలో...

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు బాలల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో ఏలూరు, పెదపాడు ఎంఇఒ నరసింహరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్ అందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. వేసవిలో దాదాపు 35 రోజుల వరకు ఆసక్తిగా విజ్ఞాన శిబిరాలకు హాజరైనందుకు విద్యార్థులను ప్రశంసించారు. గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, ఇక్కడ అనేక రకాలైన పుస్తకాలు ఉంటాయని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు పాటలు, డ్యాన్సులతో అలరించారు. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నరసింహరావు, సభ్యులు చెన్నా వెంకటరామయ్య, తిరుపతి రమేష్, గుడిపాటి నరసింహరావు, ఎవిఆర్ విజ్ఞాన వేదిక కార్యదర్శి, రిసోర్స్ పర్సన్స్ గల్లా శారదా, జి.పవన్‌కుమార్, కె.పెప్సిబాబు, బి.మనోజ్ నాగసాయి, సిహెచ్.జగదీష్, బి.పవిత్రకుమారి, ఎం.లక్ష్మి, సుజయ్‌కృష్ణ, ఎం.రాధారాణి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఎన్‌వి.గంగాభవాని అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులకు స్నాక్స్, డ్రింక్స్, మజ్జిగ అందించారు. వి లవ్ రీడింగ్ ప్రోగ్రాంకి విద్యార్థులు రావాలని, గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, సభ్యత్వం తీసుకోవడం వల్ల విద్యార్థులకు ఉపయోగపడుతుందని గ్రంథాలయ నిర్వాహకురాలు శోభ తెలిపారు.

నిడమర్రు : నిడమర్రు శాఖ గ్రంథాలయంలో ఇప్పటివరకు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఇంటి కనకదుర్గామణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానవత సంస్థల జోనల్ ఛైర్మన్ కాకర్ల వినయ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నుకున్న రంగంలో రాణించి, తమ వంతు సమాజ సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం ఫోరం అయిన ఇంటి బాబ్జి, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, బిజెపి ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ ఇంటి ఉదయ భాస్కర్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాప త్రాలు అందించారు. అనంతరం చెంచల శ్రీను దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ పాలకులు బాలరాజు పర్యవేక్షించారు.

మండవల్లి : గ్రంథాలయాల్లో ఉన్న విజ్ఞానాన్ని పెంపొందించుకుని విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాల్లో ఎంతో గొప్ప విజ్ఞానం దాగి ఉందన్నారు. గ్రంథాలయాలను వినియోగించుకు ంటే జీవితంలో గొప్ప వ్యక్తిగా ఎదగవచ్చన్నారు. వేసవిలో పిల్లలు సెల్‌ఫోన్లకు చెడు నడవడికకు దూరంగా ఉండేందుకు గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం ఎంతగానో దోహదపడిందన్నారు. ఈ విజ్ఞాన శిబిరాల్లో పలువురు వక్తలు చెప్పిన కథలు విజ్ఞానాన్ని, మనోధైర్యాన్ని, జ్ఞాపకశక్తిని ఎలా పెంచుకోవాలి అనేదానిపై చేసిన సూచనలను గుర్తుంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకుంటూ విద్యలో రాణించాలని ఆయన కోరారు. వేసవిజ్ఞాన శిబిరంలో భాగంగా పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమత ులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మెండ ఝాన్సీ, గ్రంథాలయ నిర్వాహకురాలు షేక్ పరివిణ, మెండ సురేష్ పాల్గొన్నారు.

ముదినేపల్లి : వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ముదినేపల్లి గ్రామ సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ కోరారు. ముదినేపల్లి శాఖ గ్రంథాలయంలో గత నెల ఎనిమిదో తేదీ నుంచి జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచి కైకమ్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని చదువుకొని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్పంచి కైకమ్మ, ఎంపిటిసి సభ్యులు జంపాన కోటయ్య బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి, ఈడే ఉమామహేశ్వరరావు, రియాజ్ పాల్గొన్నారు.

చాట్రాయి : చాట్రాయి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథులుగా హైస్కూల్ హెచ్ఎం జి.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. చనుబండ గ్రంథాలయ శాఖలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచి విషంపల్లి జ్యోతి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్ర మాన్ని చాటయ్య గ్రంథాలయ శాఖ లైబ్రేరియన్ బడుగు మణికంఠ, చనుబండ గ్రంథాలయ శాఖ లైబ్రేరియన్ శ్రీకాంత్ నిర్వహించారు.

కలిదిండి : స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు, సర్పంచులు ఎం.మారుతీప్రసన్న, బహుమతులను అందించారు. శశి హైస్కూల్ కరెస్పాండెంట్ గొట్టుముక్కల సత్యనారాయణరాజు, కెపిఎస్ కరెస్పాండెంట్ సానా మీనా సరస్వతి, రాము, డివి.నరసయ్య, శాఖా గ్రంథాలయ అధికారి జె.రమేష్‌బాబు, పురుషోత్తం పాల్గొన్నారు.

మాగంటి బాబుకు టిడిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు)ను స్థానిక టిడిపి నాయకులు పరామర్శించారు. ఆదివారం మాగంటి బాబు నివాసం వద్ద ఆయన ఆరోగ్య సమచారం తెలుసుకున్నారు. ఇటీవల నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో పాల్గొనేందుకు వెళ్లిన మాగంటి బాబు గాయపడి చికిత్స పొందుతూ హైదరాబాద్ నుంచి ఏలూరు వచ్చిన సందర్భంగా జంగారెడ్డిగూడెం నుంచి టిడిపి నేతలు ఆయనను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

చాట్రాయి : మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటిబాబు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మేనిఫెస్టోపై చర్చావేదికలో టిడిపి చాట్రాయి మండల నాయకులు పాల్గొన్నారు. మాగంటి బాబు మోకాలికి ఇటీవల గాయమై హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుని ఏలూరు వచ్చిన సందర్భంగా మాగంటి బాబును పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి, విజయ మిల్క్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు, మాజీ ఎంపిపి కందుల కృష్ణ, పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి కంచర్ల హనుమంతరావు, పర్వతాపురం గ్రామ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, మందలపు జగదీష్, వెల్ది నాగేశ్వరరావు, బొంతు సత్యనారాయణ, కాపోతుల రాము పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under instructions fromm my client M/s. SAI RAM AUTO FINANCE, registered partnership firm vide Regd. No. 39 of 2013, had its regisitered office at D.No. 21-4-10, Satya Sai Towers, TANUKU, W.G.Dist., was duly dissolved by all its partners namely (1) Kondreddi Chandra Sekhar, S/o. Lakshmi Veera Venkata Subba Rao, (2) Kondreddi Lakshmi Veera Venkata Subba Rao, S/o. Sree Rama Murthy, (3) Kondreddi Rajeswari, W/o. Lakshmi Veera Venkata Subba Rao, (4) Kondreddi Sri Lakshmi, W/o. Chandra Sekhar, by mutual consent through dissolution deed Dt. 01-04-2023. Kondreddi Chandra Sekhar is authrized to do all the acts necessary for closure of the business and all the affairs of the firm prior to 01-04-2023. Hence this public notice.

G.S.V.V.PRASAD
Tanuku, 09-6-23. Advocate, Kattamurivari Street, Tanuku. Cell: 93900 18122

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 44/2023

Plaintiff:
Nuli Sai Kanaka Harsha Praneeth, Rep by G.P.A. Holder Nuli Lakshmana Swamy.

Defendant:
Karmuri Naga Venkata Ram Kumar, S/o. Venkata Ratnam, D.No. 7-53, Illaparru Raod, Siddhantham-534326.

పై నెంబరు గ్రంథములో వాది, ప్రతివాది పై ప్రామిశరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేయగా ప్రతివాది దావా సమన్లు తీసుకొనకుండా Evade చేయుచున్నందున **ది.20-06-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను.** లేని ఎడల పరోక్షమందు తీర్మానించబడును.

D.RADHA
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 555/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Metla Bhuvaneswari another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) మెట్ల భువనశ్వరి, భర్త: నరసింహమూర్తి, హిందువు, స్త్రీ, 51 సం॥లు, డో.నెం. 4-118, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2) వేముల బాలఫణి, తండ్రి: యర్రయ్య, హిందువు, పురుషుడు, 38 సం॥లు, డో.నెం. 4-125, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.15-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 171/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Borra Venkateswara Rao another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) బొర్రా వెంకటేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ, హిందువు, పురుషుడు, 35 సం॥లు, డో.నెం.5-23/ఎ, అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) వేముల యర్రయ్య, తండ్రి: సూరన్న, హిందువు, పురుషుడు, 49 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.14-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMADEVI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 357/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Kondeti Narayana Rao another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) కొండేటి నారాయణరావు, తండ్రి: వెంకయ్య, హిందువు, పురుషుడు, 50 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2) వేముల రాజేశ్వరరావు, తండ్రి: వెంకట రత్నం, హిందువు, పురుషుడు, 50 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.13-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 191/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Mide Swarna Leela another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) మిద్దే స్వర్ణలీల, భర్త: సుబ్బయ్య, హిందువు, స్త్రీ, 46 సం॥లు, డో.నెం. 31-4-2, ముస్లిం వీధి, పాలకొల్లు.
2) మిద్దే సుబ్బయ్య, తండ్రి: గంగరాజు, హిందువు, పురుషుడు, 50 సం॥లు, డో.నెం. 31-4-2, ముస్లిం వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.14-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMADEVI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 199/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Pajjuri Prameela Rani another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పజ్జూరి ప్రమీలా రాణి, భర్త: విజయ, హిందువు, స్త్రీ, 50 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 18-6-4, బి.సి.ట్యాంకు వీధి, పాలకొల్లు.
2) వేముల సుబ్బలక్ష్మి, భర్త: చిరంజీవి, హిందువు, స్త్రీ, 55 సం॥లు, వ్యవసాయం, బి.సి.ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.16-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 8/2022 in O.S.No. 472/2019

బిట్వీన్:
నిమ్మల వెంకటేశ్వర్లు ***...Decree Holder***
AND
1) శ్రీమతి దావాల రామ నాగ జయలక్ష్మి
2) దావాల దశరథ రామయ్య
...Judgement Debtor

1వ Judgement Debtor: శ్రీమతి దావాల రామ నాగ జయలక్ష్మి, భర్త: దశరథ రామయ్య, 33 సం॥లు, హిందు, స్త్రీ, స్త్రీధన, పెదపాడు గ్రామం, పెదపాడు కాళ్ళ మండలం, ఏలూరు జిల్లా, EJCJC Court.

డిక్రీ హోల్డర్ తరుపున దాఖలు చసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో డిక్రీ హోల్డర్ పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై ఇ.పి. గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వుల జారీ చేసి తీర్మానము చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ళ. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 300/2022 in O.S.No. 405/2021

బిట్వీన్:
బండారు సత్య నరసింహారావు ***...పిటీషనరు /వాది***
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనరు /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించి నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారము అమలు చేయటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ళ. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 298/2022 in O.S.No. 405/2021

బిట్వీన్:
బండారు సత్య నరసింహారావు ***...పిటీషనరు /వాది***
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనరు /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించి నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారము అమలు చేయటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ళ. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 296/2022 in O.S.No. 405/2021

బిట్వీన్:
బండారు సత్య నరసింహారావు ***...పిటీషనరు /వాది***
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనరు /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించి నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారము అమలు చేయటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ళ. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 301/2022 in I.A.No. 177/2021 in O.S.No. 405/2021

బిట్వీన్:
బండారు సత్య నరసింహారావు ***...పిటీషనరు /వాది***
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనరు /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించి నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారము అమలు చేయటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ళ. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 299/2022 in I.A.No. 177/2021 in O.S.No. 405/2021

బిట్వీన్:
బండారు సత్య నరసింహారావు ***...పిటీషనరు /వాది***
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనరు /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించి నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారము అమలు చేయటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ళ. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 297/2022 in I.A.No. 177/2021 in O.S.No. 405/2021

బిట్వీన్:
బండారు సత్య నరసింహారావు ***...పిటీషనరు /వాది***
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ళ గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనరు /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించి నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారము అమలు చేయటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ళ. సెల్: 98493 56865